




నేటి

# ఆంధ్ర వార్త

సూక్ష్మమైన ప్రభావవంతమైన సమాచారం

జాతీయ తెలుగు దినపత్రిక

విశ్లేషణ



నేటి ఆంధ్ర వార్త

జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ లో జిల్లా, మండల వారీగా రిపోర్టర్లు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించగలరు

ఎడిటర్ సెల్ : 9000493179

ఏపి బ్యూరో సెల్ : 6305558963

కడప ఇన్‌ఛార్జి సెల్ : 9032264105



e-paper https://www.andhravartha.in gmail - netiandhravartha@gmail.com


ప్రచురణ : కడప ఎడిటర్ : యస్ . రమేష్ కుమార్ సంపుటి : 01 సంచిక : 15 శనివారం 02 - 08 - 2025 పేజీలు : 04, వెల రూ. 4 రూ/

Published From Kadapa : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool, Thirupathi, Anantapuram, Hyderabad


## ప్రభుత్వం చేస్తున్న

# మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- టీడీపీ శ్రేణులతో సీఎం చంద్రబాబు టెలీ కాన్ఫరెన్స్
- హాజరైన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, జోనల్ కో-ఆర్డినేటర్లు, రైతు సంఘం నేతలు
- అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం, 'సుపరిపాలనలో తొలిఅడుగు'పై దిశానిర్దేశం
- గత ప్రభుత్వంతో పోలిస్తే, తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రెండింతలు అందిస్తోందని చంద్రబాబు తెలిపారు
- ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు



ప్రజలకు మంచి చేసే పాలన అందించాల్సిన బాధ్యత తమదైతే, ఆ మంచిని సమర్థవంతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ యంత్రాంగానిదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం మంత్రులు, టీడీపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, జోనల్ కో-ఆర్డినేటర్లు, రైతు సంఘం నేతలతో నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్‌లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రేపు ప్రారంభం కానున్న 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం, 'సుపరిపాలనలో తొలిఅడుగు' వంటి అంశాలపై ఆయన పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. వైసీపీ చేస్తున్న - మిగతా 2 లో

## అమెరికాకు షాక్ ఇచ్చిన భారత్

## ఎఫ్35 యుద్ధ విమానాల డీల్‌కు బ్రేక్!



అమెరికాతో కొత్త రక్షణ ఒప్పందాలు చేసుకునేందుకు భారత్ విముఖత

ఎఫ్-35 యుద్ధ విమానాల కొనుగోలుపై ఆనాసక్తి

ట్రంప్ రివెంజ్ టారిఫ్‌లకు ప్రతీకారంగా!

భారత్‌పై 25శాతం టారిఫ్‌లతోపాటు, పెనాల్టీ విధిస్తూ ం

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల వివాదానికి తెరలేపారు

దే సమయంలో భారత్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రష్యా కీలకమైన

కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చింది

జులైలో SU-57E, SU-35M మల్టీరోల్ ఎయిర్ సుపీరియారిటీ

ఎయిర్‌క్రాఫ్ట్‌లు అందించేందుకు రష్యా ముందుకొచ్చింది

భారత్‌కు తన రక్షణ రంగ ఎగుమతులను మరింత విస్తరించాలని భావిస్తున్నఅమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరుదేశాల మధ్య కుదిరిన ఎఫ్-35 యుద్ధ విమానాల డీల్‌కు బ్రేకులు పడినట్లు తెలుస్తోంది. ఎఫ్-35 విమానాల కొనుగోలుపై భారత్ ఆసక్తి చూపడం లేదని బ్లూమ్‌బర్గ్ ఓ కథనాన్ని ప్రచురించింది. ప్రస్తుతం సుంకాల వివాదం నెలకొన్న నేపథ్యంలో రక్షణ రంగ ఒప్పందాల ఆమోదం విషయంలో భారత్ ముందుకెళ్లాలనుకోవడం లేదని వెల్లడించింది. ఇదే సమయంలో భారత్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రష్యా కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చినట్లు తెలుస్తోంది.


**టారిఫ్ వార్ ఎఫెక్ట్**

భారత్‌పై 25శాతం టారిఫ్‌లతోపాటు, పెనాల్టీ విధిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల వివాదానికి తెరలేపారు. ఈ చర్యలతో అసంతృప్తితో ఉన్న భారత్ రక్షణ రంగ ఒప్పందాల ఆమోదం విషయంలో ముందుకు - మిగతా 2 లో

## ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్

## భారత్ కంటే అమెరికాకే అధిక నష్టం

- ట్రంప్ సుంకాల ప్రభావం అమెరికా ప్రజల పైనే ఎక్కువగా ఉండవచ్చని ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక
- ఒక్కో కుటుంబంపై ఏడాదికి సగటున 2,400 డాలర్ల భారం పడుతుందని అంచనా,భారతీయ కరెన్సీలో సుమారు రూ. 2 లక్షలు
- అంతర్జాతీయ ఒడిదుడుకులను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగా ఉందని వెల్లడి
- భారత్ సహా దాదాపు 70 దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధిక టారిఫ్ విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు
- ట్రంప్ అధిక సుంకాల నిర్ణయం భారత్ సహా ఇతర దేశాల కంటే అమెరికాకే ఎక్కువ నష్టం కలిగించే అవకాశం ఉందని ఈ నివేదిక అభిప్రాయపడింది



భారత్ సహా దాదాపు 70 దేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధిక టారిఫ్ విధిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఆయా దేశాలపై భారీ సుంకాలు, జరిమానాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ట్రంప్ విధిస్తున్న సుంకాల ప్రభావం అమెరికా ప్రజల పైనే ఎక్కువగా ఉంటుందని తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. ట్రంప్ ప్రకటించిన అధిక సుంకాల కారణంగా అమెరికాలో ద్రవ్యోల్బణం పెరిగి అక్కడి కుటుంబాలకు భారంగా మారనుందని ఎస్బీఐ రీసెర్చ్ నివేదిక తెలిపింది. ఒక్కో కుటుంబంపై 2,400 డాలర్ల భారం పడుతుందని అంచనా వేసింది. ఇది భారతీయ కరెన్సీలో సుమారు రూ. 2 లక్షలు.ట్రంప్ సుంకాల ప్రభావం ఆయా ఆదాయ వర్గాలపై భిన్నంగా ఉండవచ్చని పేర్కొంది. అల్పాదాయ కుటుంబాలపై 130 డాలర్లు, అధిక ఆదాయ కుటుంబాలపై 5 వేల డాలర్ల వరకు భారం పడుతుందని - మిగతా 2 లో

## జగన్ నెల్లూరు పర్యటనపై మూడు కేసుల నమోదు




నిన్న నెల్లూరులో పర్యటించిన జగన్

వైసీపీ నేతలు, కార్యకర్తలు నిబంధనల ఉల్లంఘన

మూడు కేసులు నమోదు చేసిన పోలీసులు

## అన్నదాత సుఖీభవ పథకం కేంద్రంతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలి




చంద్రబాబు ఎన్నికల వేళ రైతుకు

రూ20 వేలు ఇస్తామన్నారన్న షర్మిల

ఇప్పుడు కేంద్రం నిధులతో

ముడిపెడుతున్నారని విమర్శలు

రైతుకు నేరుగా రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్

## రాజధాని నగరంలో

## సిగరెట్ తాగకుండానే లంగ్ క్యాన్సర్!

- ఢిల్లీలో తీవ్రస్థాయిలో వాయు కాలుష్యం
- పొగతాగని వారిలోనూ ఊపిరితిత్తుల క్యాన్సర్
- నేరుగా ఊపిరితిత్తుల్లోకి చేరుతున్న కాలుష్య కణాలు
- వాహనాల నుంచి వచ్చే పొగ, పరిశ్రమల నుంచి వెలువడే వాయువులు, నిర్మాణ పనుల వల్ల వచ్చే ధూళి, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల వచ్చే పొగ.. ఇవన్నీ గాలి నాణ్యతను దారుణంగా దిగజారుస్తున్నాయి



సాధారణంగా సిగరెట్, బీడీలు, చుట్టలు తాగే వారిలో అధికంగా లంగ్ క్యాన్సర్ కనిపిస్తుందని తెలిసిందే. కానీ దేశ రాజధాని ఢిల్లీలో నివసించే ప్రజలు కేవలం పొగతాగడం వల్ల మాత్రమే కాకుండా, పెరిగిపోతున్న వాయు కాలుష్యం కారణంగా కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు గురవుతున్నారని నివేదికలు చెబుతున్నాయి. - మిగతా 2 లో

# ఢిల్లీ ఫ్లైటెక్కిన సీఎం రేవంత్..

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీకి పయనమయ్యారు
- పర్యటనలో భాగంగా, ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరగనున్న న్యాయ సదస్సులో సీఎం పాల్గొననున్నారు
- ఈ సదస్సును ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ న్యాయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తోంది
- మానవ హక్కులు, సమాచార హక్కు చట్టం వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి
- సదస్సుకు ఎఐసీసీ ప్రముఖ నేతలు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు రాజ్యసభ సభ్యులు హాజరుకానున్నారు



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి ఢిల్లీకి పయనమయ్యారు. శుక్రవారం సాయంత్రం ఆయన ఢిల్లీ బయలుదేరగా, శనివారం సాయంత్రం తిరిగి హైదరాబాద్‌కు చేరుకోనున్నారు.ఈ పర్యటనలో భాగంగా, ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్ లో జరగనున్న న్యాయ సదస్సులో సీఎం పాల్గొననున్నారు. ఈ సదస్సును ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ న్యాయ విభాగం ఆధ్వర్యంలో నిర్వహిస్తోంది. ఇందులో మానవ హక్కులు, సమాచార హక్కు చట్టం వంటి కీలక అంశాలపై చర్చలు జరగనున్నాయి.సదస్సుకు ఎఐసీసీ ప్రముఖ నేతలు, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, పలువురు రాజ్యసభ సభ్యులు హాజరుకానున్నారు. ముఖ్యంగా, ఈ సదస్సును రాజ్యసభ సభ్యుడు డా. అభిషేక్ మనుసింగ్వీ నేతృత్వంలో నిర్వహించనున్నారు.ఈ సమావేశంలో దేశవ్యాప్తంగా న్యాయపరంగా ఎదురవుతున్న సవాళ్లు, ప్రజాస్వామ్య పరిరక్షణకు సంబంధించిన అంశాలపై కీలక చర్చలు జరగనున్నట్లు - మిగతా 2 లో

## బనకచర్ల కట్టి తీరుతామని లోకేశ్ చెబుతున్నారు



రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించే పనిలో ఉన్నారు

కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో లోకేశ్ మాట్లాడుతున్నారన్న హరీశ్ రావు

కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీత

లోపాయికారి ఒప్పందం చేసుకున్నారని ఆరోపణ

మంత్రి నారా లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టును కట్టి తీరుతామని

చెబుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు

కేంద్ర ప్రభుత్వంలో ఉన్నామనే ధైర్యంతో ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్ బనకచర్ల ప్రాజెక్టును కట్టి తీరుతామని చెబుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును కట్టి తీరుతామని లోకేశ్ మాట్లాడుతుంటే తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. 'మా తెలంగాణ హక్కుల సంగతి ఏమిటి' అని ముఖ్యమంత్రి, నీటి పారుదల - మిగతా 2 లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేరిన

## కాళేశ్వరం కమిషన్ నివేదిక



కాళేశ్వరం ప్రాజెక్టుపై న్యాయ విచారణ

చేపట్టిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్

గురువారం నివేదికను నీటిపారుదల

శాఖ ముఖ్య కార్యదర్శికి అందజేత

ముఖ్యమంత్రికి అందజేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాళేశ్వరం కమిషన్ నివేదిక అందింది. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ నివేదికను ముఖ్యమంత్రికి అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ న్యాయ విచారణ చేపట్టారు. దీనికి సంబంధించిన నివేదికను గురువారం నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జాకు అందజేశారు. ఈ రోజు ఆ నివేదిక ముఖ్యమంత్రికి చేరింది.కాళేశ్వరం బ్యారేజీల నిర్మాణంలో అనేక వైఫల్యాలు ఉన్నాయని, - మిగతా 2 లో

# సంపాదకీయం

## దళిత సాహిత్య వైతాళికుడు



ఆధిపత్య వర్గాల ధోరణి బహుజనులను విద్యకు దూరం చేయడంతో దేశ స్వాతంత్ర్యానికి పూర్వం, ఆ తరువాత ఎంతో మంది అక్షర జ్ఞానానికి దూరమయ్యారు. అయినా, జ్యోతిబా ఫూలే, బి.ఆర్. అంబేడ్కర్ వంటి ఎందరో మహనీయులు విద్యావంతులుగా మారి సమాజానికి వెలుగులు పంచారు. వీరిలో అన్నాభావు సాఠె ఒకరు. అందరిలా బడికి వెళ్లి చదువుకునే అవకాశం లేకపోయినా, జీవితమనే పాఠశాలలో విద్యార్థిగా చేరి 'విద్యా జ్ఞానం అన్ని సమస్యలకు దివ్య ఔషధం' అనే ముక్తా సాల్వె మాటలను ప్రేరణగా తీసుకుని, అక్షర జ్ఞానియై సాహిత్య సమ్రాట్‌గా ప్రసిద్ధిచెందారు. దేశ విదేశీయులతో 'అన్నా' అని పిలుపునందుకున్న మొదటి భారతీయుడు అన్నాభావు సాఠె.ఆయన అసలు పేరు 'తుకారాం భావురావ్ సాఠె'. మహారాష్ట్ర, వాటేగావ్ గ్రామంలో ఉన్న మాంగ్ వాడాలో 1920 ఆగస్టు 1న జన్మించారు. అన్నా చిన్నప్పుడు అభంగ్స్ (భక్తి పాటలు)ను లయబద్ధంగా పాడేవారు. వంశపారంపర్యంగా బంధువులు నిర్వహించే 'తమాషా' ప్రదర్శనలలో చురుకుగా పాల్గొని, జానపద వాయిద్యాలు వాయించడం, పాటలు పాడటం నేర్చుకున్నారు. కత్తి, ఈటె, బాకు, దాండ్ పట్టా, కర్రసాము యుద్ధ కళను తమాషాలకు జోడించి, బహుళ ప్రాచుర్యంలోకి తీసుకురావడంలో విశేషకృషి చేశారు. పదేళ్ళ వయస్సులో స్వాతంత్ర్యోద్యమంలో కూడా పాల్గొన్నాడు. బతుకుతెరువు కోసం కుటుంబం బొంబాయికి వలస వచ్చినపుడు ఒక సినిమా థియేటర్‌లో డోర్ కీపర్‌గా పని చేయడం అన్నా జీవితాన్ని మార్చేసింది. సినిమాల ప్రభావంతో దుకాణాలు, హోటళ్లు, సినిమా పోస్టర్లపై ఉన్న అక్షరాలను చదవడానికి యత్నిస్తూ చదవడం, రాయడం నేర్చుకున్నారు. మొదట్లో విలేకరిగా పనిచేస్తూ స్వీయ అనుభవాలు, నిజ ఘటనల ఆధారంగా కథలు రాసేవారు. సాంస్కృతిక చైతన్యం ద్వారా స్వాతంత్ర్యోద్యమంలో సామాన్య ప్రజలను భాగస్వాములను చేసేందుకు 1943లో ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ ఏర్పాటులో ముఖ్యపాత్ర వహించిన అన్నా, తన ఇద్దరు సహచరులతో 1944లో 'రెడ్ ఫ్లాగ్ కల్చరల్ స్క్వాడ్' అనే కొత్త తమాషా బృందాన్ని ఏర్పాటు చేసి, హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. తన పాటలు, మాటలతో ప్రజలను ఉద్రూతలూగించడంతో, ప్రజలు ఆయనను 'లోక్ షాహిర్' అని పిలిచేవారు. కొంతకాలం తర్వాత ప్రభుత్వం తమాషాలను నిషేధించింది. లాల్ బావతా కళాపాథక్ కోసం రాసిన నాటకాలను 'లావని' (మహారాష్ట్రలో ప్రసిద్ధిగాంచిన సంగీత నృత్య ప్రదర్శన), 'పోవాడా' (జానపద పాటలు) రూపంలోకి మార్చారు.రష్యా విప్లవం విజయగాథను వివరిస్తూ 'స్టాలిన్ గ్రాడ్' నాటకాన్ని రాయగా, అది రష్యన్ భాషలోకి అనువాదమైంది. అన్నా 1961లో రష్యాను సందర్శించారు. ఆ ప్రయాణ అనుభవాలను 'మాజా రష్యా చా ప్రవాస్' రూపంలో గ్రంథస్థం చేసిన మొదటి వ్యక్తిగా ఆశ్రితవర్గాల నుంచి చరిత్రకెక్కారు. తన జీవితకాలంలో నవలలు, చిన్న కథల సంకలనాలు, నాటకాలు వంటి 100కు పైగా రచనలు చేశారు. ఇవి రష్యన్, ఫ్రెంచ్, జర్మన్, చెక్, ఇంగ్లీష్, స్పానిష్ మొదలైన 27 అంతర్జాతీయ భాషల్లోకి అనువాదమై, ఆయన కీర్తిప్రతిష్ఠలు విదేశాలలో కూడా ప్రజ్వరిల్లాయి. బాబాసాహెబ్ భావజాలం వైపు మొగ్గు చూపి, బడుగు బలహీన కార్మిక వర్గాలను చైతన్యపరిచే రచనలు చేశారు. 'ఫకీరా' నవలను బాబాసాహెబ్‌కు అంకితం చేశారు అన్నా. రష్యాలో సినిమా నటుడు రాజ్‌కపూర్‌తో పాటు విపరీతమైన అభిమానులు కలిగిన మరొక భారతీయుడు అన్నా భావు సాఠె అని తెలుసుకొని అప్పటి భారత ప్రధాని నెహ్రూ ఆశ్చర్యానికి గురయ్యారు. 1958లో బొంబాయిలో తన అధ్యక్షతన నిర్వహించిన 'మొదటి దళిత సాహిత్య సమ్మేళనం' ప్రారంభ ప్రసంగంలో "ఈ భూమి శేష్‌నాగ్ అని పిలిచే పాము తలపై కాకుండా దళిత, బహుజన వర్గాల శ్రమ శక్తి మీద సమతుల్యతతో నిలిచివుంది" అని ప్రకటించారు. అన్నాభావు రచించిన అనేక నవలలు, కథల ఆధారంగా అనేక చలన చిత్రాలు నిర్మించారు, ఇంకా నిర్మిస్తూనే ఉన్నారు.రష్యాలో అన్నా పేరుమీద స్కాలర్‌షిప్ ఇవ్వడం మామూలు విషయం కాదు. కవి, రచయిత, విలేకరి, కార్మికుడు, నటుడు, దర్శకుడు, స్క్రీన్‌ప్లే రచయిత ఇలా బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన అన్నా సేవలను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆయన జ్ఞాపకార్థం పోస్టల్ స్టాంప్ విడుదల చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం వివిధ కట్టడాలకు, సంస్థలకు ఆయన పేరు పెట్టి గౌరవించింది. ఇటీవల మహాత్మా గాంధీ మెమోరియల్ విశ్వవిద్యాలయం మరణానంతరం అన్నా భావు సాఠెకు 'డాక్టరేట్'ను ప్రదానం చేసింది. రష్యా రాజధాని 'మాస్కో'లో అన్నా విగ్రహాన్ని మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. పాఠశాలలో విద్యాభ్యాసం చేయకుండానే తన రచనల ద్వారా గ్రామీణ వ్యవస్థ, బడుగు బలహీన, మహిళా, కార్మిక వర్గాల స్థితిని కళ్ళకు కట్టినట్టు బహిర్గతం చేసి ప్రపంచ దృష్టిని ఆకర్షించారు. దళిత సాహిత్య పితామహుడిగా, సాహిత్య సమ్రాట్‌గా ప్రసిద్ధి చెందిన అన్నాకు 'భారతరత్న' ఇవ్వాలని ఆయన అభిమానులు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. అలాగే అధికారికంగా ఆయన జయంతిని జరపాలని కోరుతున్నారు.

## ట్రంప్ టారిఫ్ ఎఫెక్ట్.. భారత్ కంటే అమెరికాకే అధిక నష్టం

అంచనా వేసింది. సగటున ఇది 2,400 డాలర్లుగా ఉండవచ్చని అంచనా వేసింది.ట్రంప్ అధిక సుంకాల నిర్ణయం భారత్ సహా ఇతర దేశాల కంటే అమెరికాకే ఎక్కువ నష్టం కలిగించే అవకాశం ఉందని ఈ నివేదిక అభిప్రాయపడింది. ఖర్చులు పెరిగి, డిమాండ్ తగ్గుతుందని, అది అమెరికా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతుందని పేర్కొంది. ట్రంప్ నిర్ణయం కారణంగా అమెరికా జీడీపీ వృద్ధి 40 నుంచి 50 బేసిస్ పాయింట్లు తగ్గే అవకాశం ఉందని అంచనా వేసింది.సుంకాల పెరుగుదలతో అమెరికాతో పాటు భారత్ కూడా సవాళ్లను ఎదుర్కొంటుందని ఈ నివేదిక స్పష్టం చేసింది. అయితే, సుంకాల ప్రభావంతో డాలర్ క్షీణించే అవకాశం ఉంటుందని, ద్రవ్యోల్బణం పెరగవచ్చని... వీటిని పరిగణనలోకి తీసుకుంటే భారత్ కంటే అమెరికానే బలహీనస్థితిలోకి వెళుతుందని అంచనా వేసింది. అంతర్జాతీయ ఒడిదుడుకులను ఎదుర్కొనేందుకు భారత్ సిద్ధంగానే ఉందని పేర్కొంది.

## జగన్ నెల్లూరు పర్యటనపై మూడు కేసుల నమోదు

వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ నెల్లూరు పర్యటన సందర్భంగా మూడు పోలీసు కేసులు నమోదయ్యాయి.జగన్ పర్యటనలో వైసీపీ నేతలు, కార్యకర్తలు నిబంధనలు ఉల్లంఘించడంతో పోలీసులు ఈ కేసులు నమోదు చేశారు.మాజీ మంత్రి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటికెళ్లే రోడ్డు వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను వైసీపీ నాయకులు, కార్యకర్తలు లాగిపడేసి.. పరుగులు తీశారు. దాంతో కావలికి చెందిన స్పెషల్ బ్రాంచ్ హెడ్ కానిస్టేబుల్ మాలకొండయ్య బారికేడ్ కింద పడిపో వడంతో చేయి విరిగింది. ఈ ఘటనలో ప్రసన్న, బొబ్బల శ్రీనివాస్ యాదవ్, పాతపాటి ప్రభాకర్ తదిత రులపై పోలీసులు కేసు నమోదు చేశారు.ఈ పర్యటన సందర్భంగా రోడ్డుపై ధర్నా చేసి ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించినందుకు ప్రసన్నకుమార్‌రెడ్డి, మరికొందరిపై దర్గామిట్ట పోలీసులు కేసు నమోదు చేశా రు. నిబంధనలకు విరుద్ధంగా బైక్ ర్యాలీ చేపట్టినందుకు దర్గామిట్ట పోలీసులు మరో కేసు నమోదు చేశారు.

## ఢిల్లీ ఫ్లైటెక్కిన సీఎం రేవంత్

సమాచారం.సదస్సు అనంతరం సీఎం రేవంత్ రెడ్డి తిరిగి హైదరాబాద్‌కు చేరుకుంటారు. ముఖ్యంగా బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్రంలో జరుగనున్న ఆందోళన కార్యక్రమం నేపథ్యంలో, ఆయన ఆగస్టు 4న తిరిగి రాష్ట్ర ప్రజల ముందుకు రానున్నారు.c

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చేరిన కాళేశ్వరం కమిషన్ నివేదిక

దీనికి కింది స్థాయి నుంచిఉన్నత స్థాయి వరకు పలువురు బాధ్యులని నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. వ్యవస్థాగత విధానాలకు విరుద్ధంగా వ్యక్తుల ఇష్టానుసారం పనులు జరిగాయని, ఉన్నతస్థాయి ఒత్తిడులకు తలొగ్గి నిబంధనలకు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నారని, ఆర్థిక అవకతవకలు చోటుచేసుకున్నాయని నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం.

# ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజల్లోకి తీసుకెళ్లాలి

మొదటిపేజీ తరువాయి –

**అన్నదాత సుఖీభవతో రైతులకు భారీ సాయం**


తమ ప్రభుత్వం చెప్పిన హామీలను అమలు చేస్తోందని చంద్రబాబు తెలిపారు. 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకాన్ని ప్రారంభిస్తున్నామని, దీని ద్వారా అర్హులైన ప్రతి రైతుకు ఏడాదికి రూ. 20,000 అందిస్తున్నామని చెప్పారు. మొదటి విడతగా, రాష్ట్ర వాటా రూ. 5,000, కేంద్రం వాటా రూ. 2,000 కలిపి మొత్తం రూ. 7,000 జమ చేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 46,85,838 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని, దీని కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2,342.92 కోట్లు విడుదల చేసిందని వివరించారు.అర్హులైన రైతుల పేర్లు లబ్ధిదారుల జాబితాలో ఉండేలా ఎమ్మెల్యేలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఒకవేళ ఎవరైనా అర్హులు మిగిలిపోతే, 155251 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. రైతులకు ప్రభుత్వం చేస్తున్న ఈ మేలును పార్టీ యంత్రాంగం ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. గత ప్రభుత్వం రైతులకు అరకొర సంక్షేమం చేసిందని, పంటల బీమాకు ప్రీమియం చెల్లించకుండా రైతులనునిరాశపరిచిందని విమర్శించారు.

**సంక్షేమం రెండింతలు, ఆనందం రెండింతలు**

గత ప్రభుత్వంతో పోలిస్తే, తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను రెండింతలు అందిస్తోందని చంద్రబాబు తెలిపారు. ఈ నెలలోనే సూపర్ సిక్స్ లోని రెండు హామీలను నెరవేరుస్తున్నామని చెప్పారు. అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేయడంతో పాటు, ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేయనున్నట్లు ప్రకటించారు.వృద్ధులు, వితంతువులకు నెలకు రూ. 4,000, దివ్యాంగులకు రూ. 6,000, మంచానికే పరిమితమైన వారికి రూ. 15,000 పింఛను ఇస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అన్న క్యాంటీన్లను పునరుద్ధరించామని, ఇచ్చిన మాట ప్రకారం ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లను అందిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం చేసే మంచి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సింది పార్టీ కార్యకర్తలేనని, నిత్యం ప్రజల్లో ఉండాలని ప్రజాప్రతినిధులకు సూచించారు.

**వైసీపీ కుట్రలను ప్రజలకు వివరించండి**

కూటమి ప్రభుత్వం సంక్షేమం చేస్తుంటే, కొందరు



ఓర్చుకోలేకపోతున్నారని చంద్రబాబు విమర్శించారు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని, ఇప్పుడు కూడా కుట్రలు పన్నుతూ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తు న్నారని అన్నారు. ఈ కుట్రల వల్ల రాష్ట్రానికి, ప్రజలకు ఎలాంటి నష్టం జరుగుతుందో ప్రజలకు వివరించాలని పార్టీ నాయకులను కోరారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో భాగంగా కోటి కుటుంబాలను కలవడమే కాకుండా, వారి మనసులను కూడా గెలుచుకోవాలని సీఎం సూచించారు. గతంలో మంచిని చెప్పుకోవడంలో విఫలమయ్యామని, ఇప్పుడు అలా జరగకూడదని స్పష్టం చేశారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరినీ గుర్తిస్తున్నామని, వారికి నామినేటెడ్ పదవులు ఇస్తున్నామని చెప్పారు. పార్టీ కార్యకర్తలే ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధానకర్త అని, వారే ప్రజల మనసు గెలుచుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# అమెరికాకు షాక్ ఇచ్చిన భారత్ - ఎఫ్35 యుద్ధ విమానాల డీల్‌కు బ్రేక్!

మొదటిపేజీ తరువాయి – వెళ్లాలనుకోవడం లేదని బ్లూమ్‌బర్గ్ తెలిపింది. ట్రంప్ సుంకాలకు భారత్ తక్షణమే దీటుగా బదులిచ్చే యోచన చేయడం లేదని, అమెరికాతో వాణిజ్య చర్చలు కొనసాగించాలని కోరుకుంటోందని ఆ కథనంలో వెల్లడించింది. అయితే కొత్త రక్షణ ఒప్పందాలను భారత్ ఆమోదించే అవకాశం లేదని తెలుస్తోంది. ఎఫ్-35 యుద్ధ విమానాల కొనుగోలుపై ఆసక్తి లేదని అమెరికా అధికారులకు భారత్ చెప్పినట్లు బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. ఈ పరిణామంతో భారత్‌కు తన రక్షణ రంగ ఎగుమతులను మరింత విస్తరించాలని భావిస్తోన్న అమెరికాకు గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లేనని రక్షణ రంగ నిపుణులు అంటున్నారు.

**స్వదేశీ యుద్ధ విమానాల తయారీపై భారత్ దృష్టి!**

స్వదేశీ పరిజ్ఞానం, దేశీయ తయారీపై దృష్టి పెట్టడమే అమెరికా డీల్‌పై భారత్ ఆసక్తి చూపకపోవడానికి మరో కారణంగా తెలుస్తోంది. దేశీయంగా రక్షణ పరికరాలను సంయుక్తంగా తయారు చేయడం, రూపొందించడంపై దృష్టి సారించే ఒప్పందాలపైనే ఇండియా ఎక్కువ ఆసక్తి చూపుతుందని రక్షణశాఖ అధికారులు వెల్లడించినట్లు బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. సాంకేతిక పరిజ్ఞాన భాగస్వామ్యం, స్థానికంగా తయారీ, స్వదేశీ సామర్థ్య అభివృద్ధికి భారత్ కట్టుబడి ఉందని వారు చెప్పినట్లు వెల్లడించింది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటన సందర్భంగా, శత్రుభీకరమైన ఎఫ్?-35 యుద్ధవిమానాలను విక్రయించేందుకు యూఎస్ అంగీకరించింది .మోదీతో భేటీ అనంతరం ట్రంప్ డీల్‌పై ప్రకటన చేశారు.

**భారత్‌కు రష్యా బంపర్ ఆఫర్?!**

ఇదే సమయంలో భారత్ ప్రాధాన్యతలకు అనుగుణంగా రష్యా కీలకమైన కొత్త ప్రతిపాదనను తీసుకొచ్చింది. ఈ జులైలో SU-57E, SU-35M మల్టీరోల్ ఎయిర్ సుపీరియారిటీ ఎయిర్‌క్రాఫ్ట్‌లు అందించేందుకు రష్యా ముందుకొచ్చింది. ఇందులో భాగంగా భారత్‌లోనే తయారు చేసుకునేందుకు యుద్ధ



విమానానికి సంబంధించి పూర్తి సాంకేతికత బదిలీ చేస్తామని రష్యా ఆఫర్ చేసినట్లు తెలుస్తోంది. ఈ ప్రతిపాదనను రష్యన్ రక్షణ సంస్థ రోస్టెక్, విమానాల తయారీ సంస్థ సుఖోయ్ సమర్పించాయి. వచ్చే మూడు నాలుగేళ్లలో 20 నుంచి 30 వరకు %ూఖ-57జు% యుద్ధ విమానాల డెలవరీ చేసేలా ప్రతిపాదన చేశాయి. తర్వాత స్థానికంగా 2030 నాటికి 70 నుంచి 100 యుద్ధ విమానాలను ఉత్పత్తి చేసుకోవచ్చు. అంతేకాదు క్షీణిస్తున్న భారత స్క్వాడ్రన్ బలాన్ని తిరిగి పెంచేందుకు ఎఫ్-35 ఎయిర్‌కాఫ్ట్‌లను ఇచ్చేందుకు కూడా రష్యా ప్రతిపాదించింది. ఇప్పటికే నాసిక్‌లోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ తయారీ కేంద్రంలో 220కి పైగా SU-30 MKI విమానాలను తయారు చేశారు. తాజా డీల్‌కు భారత్ అంగీకరిస్తే స్థానికీకరణ రేటు 60 శాతానికి చేరే అవకాశం ఉంది.

# రాజధాని నగరంలో సిగరెట్ తాగకుండానే లంగ్ క్యాన్సర్!



మొదటిపేజీ తరువాయి – వైద్య నిపుణుల ప్రకారం, గతంతో పోలిస్తే పొగతాగని వారిలో కూడా లంగ్ క్యాన్సర్ కేసులు గణనీయంగా పెరిగాయి. దీనికి ప్రధాన కారణం నగరంలోని ప్రమాదకరమైన వాయు కాలుష్యమే.ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) ప్రమాణాల ప్రకారం, గాలిలో కాలుష్య కణాల (పీఎమ్ 2.5) స్థాయి చాలా ఎక్కువగా ఉంది. ఈ సూక్ష్మ కణాలు శ్వాస తీసుకున్నప్పుడు నేరుగా ఊపిరితిత్తుల్లోకి ప్రవేశించి, వాటి కణజాలంపై హానికరమైన ప్రభావాన్ని చూపుతాయి. ఈ కణాలు ఊపిరితిత్తుల కణాలను దెబ్బతీయడం వల్ల కాలక్రమేణా క్యాన్సర్‌గా మారే అవకాశం ఉంది.ఢిల్లీలో నివసించే ప్రజలు, ముఖ్యంగా పొగతాగని వారు ఊపిరితిత్తుల క్యాన్సర్ బారిన పడటానికి గల కారణాలను వైద్య నిపుణులు ఇలా వివరిస్తున్నారు:

**వాయు కాలుష్యం:** వాహనాల నుంచి వచ్చే పొగ, పరిశ్రమల నుంచి వెలువడే వాయువులు, నిర్మాణ పనుల వల్ల వచ్చే ధూళి, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల వచ్చే పొగ.. ఇవన్నీ గాలి నాణ్యతను దారుణంగా దిగజారుస్తున్నాయి.

**సైలెంట్ కిల్లర్:** పొగతాగని వారికి వచ్చే ఊపిరితిత్తుల క్యాన్సర్‌ను గుర్తించడం చాలా కష్టం. దీని లక్షణాలు చాలా ఆలస్యంగా, అంటే వ్యాధి తీవ్ర దశకు చేరుకున్నాకే బయటపడతాయి. దగ్గు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, ఛాతీ నొప్పి వంటివి సాధారణంగా కనిపించే లక్షణాలు.

**ఎక్కువ రిస్క్ ఉన్నవారు:** వృద్ధులు, పిల్లలు, మరియు ఇప్పటికే శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు ఈ కాలుష్యం వల్ల ఎక్కువ ప్రమాదంలో ఉంటారు.

**ఈ ప్రమాదకరమైన పరిస్థితి నుంచి బయటపడటానికి వైద్యులు కొన్ని జాగ్రత్తలను సూచిస్తున్నారు:**మాస్కులు ధరించడం: కాలుష్యం ఎక్కువగా ఉన్న రోజుల్లో బయటికి వెళ్ళినప్పుడు ఎన్-95 మాస్కులు ధరించడం మంచిది.ఎయిర్ ప్యూరిఫైయర్‌లు: ఇంట్లో గాలి నాణ్యతను మెరుగుపరచడానికి ఎయిర్ ప్యూరిఫైయర్‌లను ఉపయోగించడం.వ్యాయామం: క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవాలి.నివారణ చర్యలు: కాలుష్యాన్ని తగ్గించడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు మద్దతు ఇవ్వాలి.ఢిల్లీలో ఈ పరిస్థితి చూస్తుంటే, వాయు కాలుష్యం ఒక ఆరోగ్య సమస్య మాత్రమే కాదు, ఒక సామాజిక సమస్యగా కూడా మారిందని అర్థమవుతోంది. ఇది ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది.

# అన్నదాత సుఖీభవ పథకం కేంద్రంతో ముడిపెట్టకుండా రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలి

మొదటిపేజీ తరువాయి – ఏపీలోని కూటమి ప్రభుత్వంపై రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబు ఇచ్చేది అన్నదాత సుఖీభవ కాదని, అన్నదాత దుఃఖీభవ అని విమర్శించారు. సూపర్ సిక్స్ హామీలు అందరికీ కాదని, కొందరికేనని ఆరోపించారు. ఏపీలో 76.07 లక్షల మంది రైతులుంటే చంద్రబాబు సర్కారు ఎంపిక చేసింది కేవలం 47 లక్షల మందినే అని వెల్లడించారు. వడపోతల పేరుతో 30 లక్షల మంది రైతులకు టోకరా వేశారని షర్మిల మండిపడ్డారు. "ఇప్పటికే గ్యాస్ సిలిండర్లు సగం మందికే ఇస్తున్నారు... తల్లికి వందనం కింద 20 లక్షల మంది బిడ్డలకు కోత పెట్టారు... ఇప్పుడు సుఖీభవ పేరుతో రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వమే రూ.20 వేలు ఇస్తుందని ఎన్నికల ప్రచారంలో బాబు ఊదరగొట్టారు.కేంద్రం ఇచ్చే రూ.6 వేలతో



ముడిపెట్టారు.కేంద్రం ఇచ్చే రూ.6 వేలు పక్కన బెడితే రాష్ట్ర నిధుల నుంచి మీరు ఇచ్చేది రూ.14 వేలు మాత్రమే. ఆనాడు ప్రతిపక్షంలో పెద్ద పెద్ద మాటలు చెప్పారు. కేంద్ర పథకంతో రాష్ట్రానికి ఏం సంబంధం అని మాటల తూటాలు పేల్చారు. కేంద్రం నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నప్పుడు మీరు ఇచ్చినట్టు ఎలా చెప్పుకుంటారు అని నాడు ప్రశ్నించారు. రెండూ కలిసే ప్రశ్నే లేద న్నారు. ఆనాడు అన్ని మాటలు చెప్పిన మీరు ఇప్పుడు కేంద్రం నిధులతో ఎందుకు లింక్ పెట్టారు? మీరు ఇస్తామని చెప్పిన రూ.20 వేలలో కేంద్రం వాటాను ఎందుకు కలిపారు హామీలు ఇచ్చేముందు కేంద్రం వాటాతో కలిపి అని ఎందుకు చెప్పలేదు కేంద్రం ఇచ్చే పీఎం కిసాన్ పథకం దేశంలో ఉన్న రైతులందరికీ.ఏపీకి మాత్రమే కాదు కదా! దీనికి చంద్రబాబు సమాధానం చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా అన్నదాత సుఖీభవ పథకం కింద రైతుకు రూ.20 వేలు ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం" అంటూ షర్మిల స్పష్టం చేశారు.

# బనకచర్ల కట్టి తీరుతామని లోకేశ్ చెబుతున్నారు

శాఖ మంత్రి, కాంగ్రెస్ నాయకులు ఎవరూ మాట్లాడటం లేదని విమర్శించారు.ఏదో లోపాయికారి ఒప్పందం చేసుకున్నందువల్ల వారు మాట్లాడటం లేదని ఆయన ఆరోపించారు. గోదావరి-బనకచర్ల అజెండాలో ఉంటే తాము ఉమ్మడి రాష్ట్రాల సమావేశానికి రాబోమని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేంద్రానికి లేఖ రాస్తే, ముఖ్యమంత్రి, అధికారులు మాత్రం ఇటీవల హాజరయ్యారని గుర్తుచేశారు. రాత్రికి రాత్రి ఢిల్లీకి వెళ్లి... మొదటి అంశమే బనకచర్ల ఉన్నప్పటికీ సమావేశంలో పాల్గొని, కమిటీ వేయడానికి అంగీకరించారని ఆరోపించారు.తెలంగాణ కాంగ్రెస్ నేతల ధైర్యం చూసుకొని లోకేశ్ బనకచర్ల కట్టి తీరుతామని చెబుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బనకచర్లపై ఎందుకు మాట్లాడటం లేదో చెప్పాలని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ మౌనం కారణంగానే చంద్రబాబు బనకచర్లపై బుల్డోజింగ్ విధానంతో వెళుతున్నారని విమర్శించారు. మేం బనకచర్ల కట్టి తీరుతామని లోకేశ్ చెబుతుంటే, అసలు బనకచర్ల కడితే కదా అడ్డుకునేది అని రేవంత్ రెడ్డి చెబుతుండటం విడ్డూరంగా ఉందని అన్నారు.రేవంత్ రెడ్డి గురుదక్షిణ చెల్లించుకునే పనిలో ఉన్నట్లుగా కనిపిస్తోందని ఎద్దేవా చేశారు. బనకచర్లపై లోకేశ్ బరితెగించి మాట్లాడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు. తన పదవిని కాపాడుకోవడం కోసం రేవంత్ రెడ్డి గురు దక్షిణ చెల్లించే పనిలో ఉండగా, ఢిల్లీలో పీఠాన్ని కాపాడుకోవడం కోసం బీజేపీ మౌనంగా ఉంటోందని ధ్వజమెత్తారు.



# తల్లిపాల వారోత్సవాలు..



**ఆంధ్ర వార్త పులివెందుల ఆగస్టు 1 :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని ఎర్రగుడిపల్లి 2 అంగనవాడి సెంటర్లో ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజ్యలక్ష్మి ఏఎన్ఎం నాగమణి మహిళా పోలీసులు హరితల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ రాజ్యలక్ష్మి మాట్లాడుతూ శిశువు పుట్టిన దగ్గర నుంచి రెండేళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. తల్లిపాలు బిడ్డ మానసిక, శారీరకంగా ఎదుగులకు ఉపయోగపడతాయన్నారు. చాలా మంది తల్లులు పిల్లలకు తేనె, నీళ్ల వంటివి పడుతుంటారని, అలా చేయడం వల్ల బిడ్డ అనారోగ్యానికి గురవుతారన్నారు. ఏడవ నెల నుంచి బిడ్డకు అనుబంధ పోషకాహారాన్ని అందించాలని,పిల్లల్లో వ్యాధినిరోధకశక్తి పెరగడానికి తల్లిపాలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది. గర్భిణీలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్స్ స్ట్రాంగ్ రూములు పరిశీలించిన అధికారులు



**ఆంధ్ర వార్త పులివెందుల అర్బన్ ఆగస్టు 01 :** పులివెందుల మండలం లో జరిగే జడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి స్ట్రాంగ్ రూమ్ లను శుక్రవారం పులివెందుల సీఐ చాంద్ భాష, ఎమ్మార్వో నజీర్ అహ్మద్ , ఎంపీడీవో లు సంబంధిత అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఎన్నికలు జరుగు సమయాలలో భద్రత విషయంలో నిర్లక్ష్యం వహించొద్దని హెచ్చరించారు. స్ట్రాంగ్ రూమ్ లోపల, బయట భద్రతా ఏర్పాట్లు పటి ష్టంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ నిరంతరం కొనసాగుతుండాలని,. ప్రతీ రికార్డులో అన్ని వివరాలను స్పష్టంగా నమోదు సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పిటిసి స్థానానికి నామినేషన్ దాఖలు చేసిన మా రెడ్డి లతారెడ్డి

**హాజరైన జిల్లా స్థాయి కూటమినేతలు**



**ఆంధ్ర వార్త పులివెందుల అర్బన్:** పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికకు సంబంధించి శుక్రవారం టిడిపి తరపున బీటెక్ రవి సతీమణి మా రెడ్డి లతా రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నిక స్థానానికి సంబంధించి తెలుగుదేశం పార్టీ తరుపున కూటమి నాయకులు ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి, కడపజిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి,రాష్ట్ర మార్క్ఫైడ్ డైరెక్టర్ బీజేపీ సీనియర్ నేత వంగల శశి భూషణ్ రెడ్డి ,కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి సతీమణి మారెడ్డి లతా రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా బీటెక్ మాట్లాడుతూ పులివెందులలో జడ్పీటీసీ ఉప ఎన్నిక వలన టిడిపి బలపడుతుందన్న అధిష్టానం సూచనల మేరకు పులివెందుల మండల నాయకుల ఆలోచన మేరకు టిడిపి అభివృద్ధికి దోహదపడే ఏ చిన్న అవకాశాన్ని వదులుకోబోమని ఎంతటి రిస్క్ అయినా సరే తీసుకొని చంద్రబాబు నాయుడు గారికి ఒక మంచి కానుక అందించాలన్న ఉద్దేశంతో నాయకులు కార్యకర్తలు శ్రమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్సి కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మిద్దె.మురళి



**ఆంధ్ర వార్త తొండూరు ఆగస్టు 01 :** పులివెందుల టిడిపి ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి) ఆదేశాల మేరకు శుక్రవారం నాడు మదూరు గ్రామం ఎస్సి కాలనీలో టిడిపి ఎస్సీ సెల్ తొండూరు మండల అధ్యక్షులు మిద్దె.మురళి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మిద్దె మురళి మాట్లాడుతూ తొండూరు మండల పరిశీలకులు మా రెడ్డి జయభరత్ రెడ్డి తొండూరు మండల అధ్యక్షులు వెన్నపూస శివ మోహన్ రెడ్డి ఆదేశాల లో భాగంగా ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.పింఛన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరు చాలా సంతోషంగా ఉన్నారు గవర్నమెంట్ ఉద్యోగస్తులుగా పనిచేస్తున్న వారికైనా జీతాలు కొంచెం లేటుగా పడతాయేమో గాని పింఛన్ తీసుకుంటున్న వారికి మాత్రం కచ్చితంగా ఒకటి వ తేదీనే పింఛన్ ఇస్తున్న చంద్రబాబునాయుడు కి వృద్ధాప్య పింఛన్ తీసుకుంటున్నవారు కృతజ్ఞతలు తెలిపారు. ఒక నెల 1వ తేదీ ఆదివారం వస్తే గనుక ముందు రోజు 31వ తారీకు శనివారమే ఇస్తున్నారు అని ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో మదూరు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉప ఎన్నికలో పోటీ చేస్తున్నాం

**నియోజకవర్గ ఇన్చార్జి బీటెక్ రవి**



**ఆంధ్ర వార్త పులివెందుల ఆగస్టు 01 :** పులివెందుల ఇంచార్జ్ రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి )స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మామాట్లాడుతు జడ్పిటిసి స్థానానికి శుక్రవారం మధ్యాహ్నం సతీమణి లతా రెడ్డి టిడిపి నాయకులతో కలిసి నామినేషన్ వేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ ఎన్నిక తెలుగుదేశం పార్టీ బలోపే తానికి ఎంతో తోడ్పడుతుందని, విజయం తమదే అని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం అధికారం ఏర్పడినప్పుడు నుంచి ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించిందని,పింఛన్లు మూడు వేల రూపాయల పెంపు, రైతులకు డ్రిప్ పైపులు,ఆగస్టు రెండో తేదీన అన్నదాత సుఖీభవ ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సులు కూడా అందుబాటులోకి తెస్తుంది ,తమ విజయంతో వైయస్ కంచుకోటలో పాగా వేస్తామని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముత్యపు కవచంలో దర్శనమిచ్చిన వాసవి మాత



**ఆంధ్ర వార్త వేంపల్లె ఆగస్టు 01 :** శ్రావణమాసం 2వ శుక్రవారం పురస్కరించుకుని వేంపల్లెలోని 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ముత్యపు కవచంలో వాసవి మాత దర్శనమిచ్చారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ తెలిపారు. ఆలయంలో ఉదయం ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో అమ్మవారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చన, మంత్రపుష్పం, మహా మంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు.అనంతరం ఉత్సవ మూర్తి అమ్మవారిని ముత్యపు కవచంతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించా మన్నారు. రాత్రి ఆలయంలో అమ్మవారికి ప్రాకారోత్సవం నిర్వహించారు.అలాగే మహిళలు కుంకుమ పూజ,వాసవి అష్టోత్తరం, లక్ష్మీ అష్టోత్తరం పఠించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువ సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు,ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు,అవోపా మహిళా విభాగ్ ఉపాధ్యక్షురాలు బైరిశెట్టి నాగలక్ష్మి,మహిళా మండలి కార్యవర్గ సభ్యులు మృధుల, హేమలత,కళావతి,వరలక్ష్మి,కవిత, ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,శ్రీ వాసవి కళ్యాణ మండపం,మహిళా మండలి కార్యవర్గ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో స్పాట్ అడ్మిషన్స్ ప్రారంభం

**ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శివ శంకర్**



**ఆంధ్ర వార్త సింహాద్రిపురం ఆగస్టు 01 :** సింహాద్రిపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో తక్షణ ప్రవేశాలు ప్రారంభమయ్యాయని కళాశాల ప్రిన్సిపాల్ శివశంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు ఈ సందర్భంగా పత్రికాముఖంగా తెలియజేస్తూ పాలిసెట్ ద్వారా భర్తీ కాలేని సీట్లను ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ. శివ శంకర్ ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రవేశాల ద్వారా భర్తీ చేస్తున్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులు, పాలిసెట్ ర్యాంక్ ఉన్నవారు లేకపోయినా కూడా స్పాట్ అడ్మిషన్ కోసం అర్హులు. ఆసక్తి ఉన్నవారు తక్షణమే కళాశాల కార్యాలయంలో సంబంధిత పత్రాలతో సంప్రదించాలి. అడ్మిషన్ ప్రక్రియ మొదటి వచ్చినవారికి ప్రాధాన్యత ప్రాతిపదికన ఉంటుంది. మరిన్ని వివరాలకు 9010 222 184 నంబరుకు సంప్రదించవలెనని తెలియజేశారు.

# గండి క్షేత్రం మార్గంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం

**మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు**



**ఆంధ్ర వార్త వేంపల్లె ఆగస్టు 01 :** శ్రావణ మాసం రెండవ శనివారం సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వేంపల్లె మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. గండి క్షేత్రంలోని వీరాంజనేయ స్వామి దేవస్థానము నందు శ్రావణమాసం రెండవ శనివారం సందర్భంగా ఆలయానికి వేలాదిమంది భక్తులు తరలివస్తారని తెలిపారు. వందలాది మంది భక్తులు ఆంజనేయ స్వామి ని దర్శించుకునేందుకు భక్తి, శ్రద్ధలతో కాలినడకన గండిక్షేత్రం కు చేరుకుంటారని తెలిపారు. భక్తుల ఆకలి తీర్చేందుకు గండి క్షేత్రం మార్గ మధ్యలోని వీరన్నగట్టుపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఉన్న కాశిరెడ్డి నాయన గుడి వద్ద మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తన సొంత నిధులతో శనివారం మధ్యాహ్నం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. అన్నదాన కార్యక్రమంలో వేంపల్లె మానవతా చైర్మన్ చక్రపాణి రెడ్డి, కో - చైర్మన్ కావలి కృష్ణ తేజ , రీజినల్ చైర్మన్ చల్లా బాలాజీ , కార్యవర్గ సభ్యులు, మానవతా డైరెక్టర్ బోర్డు సభ్యులు, అడ్వైజర్ బోర్డు సభ్యులు, మానవత కుటుంబ సభ్యులు పాల్గొంటారని మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు తెలిపారు.

## తులసిరెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన జర్నలిస్టులు



**ఆంధ్ర వార్త వేంపల్లె ఆగస్టు 01 :** కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి 75 వ పుట్టిన రోజు సందర్భంగా వేంపల్లె పట్టణంలోని ఆయన స్వగృహంలో తులసి రెడ్డి ని కలిసి జర్నలిస్టులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శాలువ, పూలదండలతో తులసిరెడ్డి ని సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే గొప్ప నాయకుడు తులసిరెడ్డి అని వారు అన్నారు. తులసిరెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జర్నలిస్టులు ఓబుళరెడ్డి రాజశేఖర్ రెడ్డి , గఫార్ , కేపి వెంకట రమణ, బీగాల రామకృష్ణ , సింగపూర్ సుబ్బారెడ్డి , అమర్ నాద్ రెడ్డి , దొంతు సతీష్ , శ్రీనివాసులు రెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీరామచంద్ర స్వామి విగ్రహ ప్రతిష్ట ఆహ్వానం

**ఆంధ్ర వార్త పులివెందుల అర్బన్:** ఆగస్ట్ 2 వ తేదీ నుండి 4 వ తేదీ వరకు పులివెందుల సమీపంలోని వెంకటాపురం %దీజ% కాలనీలో శ్రీ సీత లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ రాముల వారి విగ్రహ ప్రతిష్ఠ మరియు ధ్వజస్తంభ మహోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు. రెండవ తేదీ గంగాయనం, గోపూజ, కలశస్థాపన, 3 వ తేదీ ప్రాతః కాల పూజలు, గజ ప్రతిష్ట మరియు నాలుగవ తేదీన విగ్రహ ప్రతిష్ట, మహా కుంభాభిషేకం అనంతరం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవాలు తదుపరి అన్న ప్రసాద కార్యక్రమాలు మరియు గ్రామోత్సవ కార్యక్రమాలు నిర్వహించబడునని కావున ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమానికి వచ్చి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి కార్యక్రమాలను విజయవంతం చేసి శ్రీరామచంద్ర స్వామి వారి ఆశీస్సులు అందుకోవాలని పిలుపునిచ్చారు.

## అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం



**ఆంధ్ర వార్త పులివెందుల రూరల్ ఆగస్టు 01 :** పులివెందుల 3 సెక్టార్ లోని క్రిస్టియన్ లైన్ 2 అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం లో ప్రాజెక్ట్ సీడీపీఓ సునీత మాట్లాడుతూ తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి అమృతం వంటివని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, అప్పుడే పుట్టిన శిశువు కి ముర్రు పాలు మొదటి టీకా తో సమానం అని, అలాగే శిశువు కి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలని, డబ్బాపాలు త్రాగించరాదని, బరువు తక్కువగా పుట్టిన పిల్లలు తల్లిపాలు సరిగా త్రాగలేరని, అటువంటి పిల్లలకు తల్లిపాలు త్రాగించడానికి తీసుకోవలసిన జాగ్రత్త లు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి, తల్లిపాలు త్రాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యం తో పాటుగా గర్భాశయ, బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా తల్లులు ఆరోగ్యం గా ఉండగలరు. అలాగే డబ్బా పాలు త్రాగే పిల్లలలో కంటే తల్లిపాలు త్రాగే పిల్లలలో ప్రజ్ఞా స్థాయి ఎక్కువగా ఉంటుంది అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సెక్టార్ సూపెర్వైసోర్ హేమలత, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్స్, ఆశ, తదితరులు పాల్గొన్నారు.

## ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో సీపీఆర్ పై అవగాహన

**గుండె వైద్య నిపుణులు డాక్టర్ శ్రావణ్ కుమార్ రెడ్డి, డాక్టర్ ఎస్ఎఫ్ భాష**



**ఆంధ్ర వార్త వేంపల్లె ఆగస్టు 01 :** ఇడుపులపాయ ఆర్జీయూకేటీ - ఆర్కేవ్యాలీ లో యన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో వేంపల్లె కు చెందిన డాక్టర్ యస్ ఎఫ్ భాష , ప్రముఖ గుండె సంబంధిత డాక్టర్ నిపుణులు శ్రావణ్ కుమార్ రెడ్డి సీపీఆర్ , లైఫ్ సపోర్ట్ విధానం గురించి డెమో ద్వారా విధ్యార్థులకు , అధ్యాపకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రముఖ గుండె జబ్బుల నిపుణులు శ్రావణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఎవరైనా పడిపోయిన వెంటనే చదునైన నేలపై పడుకో బెట్టి పల్స్ చెక్ చేసి అ తరువాత సీపీ ఆర్ చేయాలని తెలిపారు. సీపీఆర్ చేసే విదానం ను విధ్యార్థులకు ప్రత్యక్షంగా చేయించి చూపించారు. అదే విధంగా గుండె జబ్బుల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, గుండె బబ్బులకు సంబందించిన లక్షణాలను తెలియజేశారు. అనంతరం ట్రిపుల్ ఐటీ అధ్యాపక బృందం డాక్టర్ ఎస్ ఎఫ్ బాష, శ్రావణ్ కుమార్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమార స్వామి గుప్తా, ఏవో రవికుమార్ , డీన్ రమేష్ కైలాస్ , యన్ ఎస్ ఎస్ కో ఆర్డినేటర్ దీప్తి , యన్ ఎస్ ఎస్ ప్రొ" జి. తిరుపతి రెడ్డి , ఆర్కేవ్యాలీ డాక్టర్లు , అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తులసి రెడ్డి జన్మ దిన వేడుకలు



**ఆంధ్ర వార్త వేంపల్లె ఆగస్టు 01 :** రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి 75 వ జన్మ దిన వేడుకలు శుక్రవారం వేంపల్లి లో ఘనంగా జరిగాయి. పార్టీలకతీతంగ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తులసిరెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పులివెందుల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయ కర్త ధృవకుమార్ రెడ్డి, మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్తార్, జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం, ప్రసాద్ గౌడ్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారెడ్డి, పూల నజీర్, బీగాల రామకృష్ణ , అనిల్ కుమార్ రెడ్డి, శంకర్ రెడ్డి,వెంకటేష్, రామాంజనేయ రెడ్డి, సుబ్రమణ్య శర్మ, అత్తింజేరి శ్రీనాథ్, డాక్టర్ భాషా , అమర్ నాథ్ రెడ్డి, సాయి, ఉత్తన్న, జయరామి రెడ్డి, జిలానీ భాషా, రమణమ్మ, స్వజనా రెడ్డి, నాగరాజు ,రమణ,రమేష్, మేదర రవి కుమార్ ,మల్లంగి భాస్కర్ రెడ్డి, డాక్టర్ సుబ్బా రెడ్డి, ఆర్ వి రమేష్, శ్రీనివాస రెడ్డి, మోహన్ రెడ్డి, గఫార్, బద్రి, రవి, వేమయ్య, వేమ రాజా, వినయ్ ,కాంతమ్మ ,హన్సిక రెడ్డి, సంగమేశ్వర రెడ్డి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తులసి రెడ్డి కి శుభా కాంక్షలు తెలిపారు.

## అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



**ఆంధ్ర వార్త పులివెందుల అర్బన్ ఆగస్టు 01 :** పులివెందుల పట్టణ పరిధిలో నూతన ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి ఆలఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని అమ్మ వారికి విశేష పూజ కార్యక్రమాలు ఆలయ ప్రధాన అర్చకుల ఆధ్వ ర్యంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మాల్లో భాగంగా శుక్రవారం శ్రావణ మాస పురస్కరిం చుకొని తెల్లవారు జామున నుండి అమ్మ వారికి పంచా మృతాభిషేకం, సహ స్రనామార్చన, లలిత సహ స్రనామం, గాయత్రి మంత్రో చ్ఛరణం కుంకుమార్చన తదితర పూజా కార్యక్రమాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు తూగుట్ల మధు మాట్లాడుతూ ఎంతో మహిమగల శ్రీ చక్ర సహిత మహాలక్ష్మి అమ్మవారి ఆలయానికి ప్రతి శుక్రవారం పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని తమ మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందని, ఈ శ్రావణ మాసంలో రానున్న వరలక్ష్మి వ్రత పూజా కార్యక్రమాలను ప్రతి సంవత్సరం లాగా యధావిధిగా అమ్మవారి అనుగ్రహ ఆశీస్సులతో అత్యంత శోభాయ మానంగా నిర్వహించడం జరుగుతుందని, అదే రోజు అన్నదాన కార్యక్రమాలు గ్రామోత్సవం పెద్ద సంఖ్యలో నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ శ్రావణమాసంలో శుక్రవారలు అమ్మవారికి ప్రత్యేక పూజ నైవేద్యాలు నిర్వ హించడం జరుగు తోందన్నారు. వరలక్ష్మి వ్రతం రోజు నిర్వహించబోవు వ్రత పూజ కార్య క్రమాలకు ప్రతి ఒక్కరూ ఆహ్వానితులేని పిలుపునిచ్చారు. అనం తరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అంద జేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజు ఆధ్వర్యంలో నిరుపేద లకు టార్పాలిన్ పట్టాలు పంపిణ



**ఆంధ్ర వార్త పులివెందుల రూరల్ ఆగస్టు 01 :** పులివెందుల మండలం, కనంపల్లి గ్రామం లోని పేద కుటుంబా లకు టార్పాలిన్ పట్టాలు షాందసాని ఫౌండేషన్ వారి సహకారం తో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో శుక్రవారం కనంపల్లి గ్రామం లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమం లో సేవాసమితి సభ్యులు బండారు రాజు,రామాంజి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉద్యోగం సాధించినందుకు ఆనందం వ్యక్తం చేస్తున్న కుటుంబ సభ్యులు



**ఆంధ్ర వార్త పులివెందుల రూరల్ ఆగస్టు 01 :** పులివెందుల పట్టణంలోని వెంకటాపురం కాలనీలో నివాసముంటు టెంకాయలను అమ్ముకుని జీవనం సాగిస్తున్న సాకే నాగార్జున, నాగేశ్వరి దంపతుల కుమార్తె సాకే నీరజకు పోలీసు కానిస్టేబుల్ జాబ్ వరించింది. శుక్రవారం వెలువడిన పోలీసు కానిస్టేబుల్స్ ఫలితాలలో నీరజ కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది. ఈమె పులివెందుల వైఎస్సార్ఎం బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపీసీ, లయోలా డిగ్రీ కళాశాలలో బీఎస్సీ పూర్తి చేసి ఎంబీఏ చేయాలనుకుంది. తనకు పోలీసు ఉద్యోగంపట్ల మక్కువ ఉండటంతో అందుకోసం ప్రతిరోజు ఎంతో కష్టపడేది. తన తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని చూసి నీరజ కచ్చితంగా పోలీసు శాఖలో జాబ్ సాధించాలని కష్టపడి చదివింది. ఎస్ఐ పోస్టుకు పరీక్ష రాయగా, ఒక్క మార్కులో చేజారిపోయింది. తన పట్టుదల వీడకుండా కానిస్టేబుల్ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి 103 మార్కులు సాధించి కానిస్టేబుల్ ఉద్యోగాన్ని కైవసం చేసుకుంది. ఈమె తల్లిదండ్రులకు ముగ్గురు ఆడపిల్లల సంతానం కావడంతో పెద్దమ్మాయికి వివాహం కాగా, రెండవ అమ్మాయి నీరజ పోలీసు ఉద్యోగం సాధించింది. మూడవ అమ్మాయి డిగ్రీ చదువుతోంది. ఆడపిల్లలను మగపిల్లల మాదిరిగా చూసుకుంటూ తమ పిల్లలను బాగా చదివించి ప్రయోజకులను చేయాలనుకున్నారు. తమ తల్లిదండ్రుల కష్టాలను చూసి నీరజ పట్టుదలతో పోలీసు శాఖలో ఉద్యోగం సాధించింది. నీరజ ఉద్యోగం సాధించడంపట్ల తల్లిదండ్రులతోపాటు పలువురు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు.

# తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం



**ఆంధ్ర వార్త పెండ్లిమర్రి ఆగస్టు 01 :** పెండ్లిమర్రి మండలం ఇసుక పల్లె పంచాయతీ గ్రామ పరిధిలో అంగన్వాడీ సెంటర్ లో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమం లో ఐ.సి.డి.ఎస్ సూపర్వైజర్ కల్పన మాట్లాడుతూ తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి అమృతం వంటివని, బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలని, అప్పుడే పుట్టిన శిశువు కి ముర్రు పాలు మొదటి టీకా తో సమానం అని, అలాగే శిశువు కి ఆరు నెలలు కేవలం తల్లిపాలు మాత్రమే త్రాగించాలని, డబ్బాపాలు త్రాగించరాదని, బరువు తక్కువగా పుట్టిన పిల్లలు తల్లిపాలు సరిగా త్రాగలేరని, అటువంటి పిల్లలకు తల్లిపాలు త్రాగించడానికి తీసుకోవలసిన జాగ్రత్త లు, తల్లిపాల ప్రాముఖ్యత గురించి, తల్లిపాలు త్రాగించడం వల్ల బిడ్డ ఆరోగ్యం తో పాటుగా గర్భాశయ, బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా తల్లులు ఆరోగ్యం గా ఉండగలరు. అలాగే డబ్బా పాలు త్రాగే పిల్లలలో కంటే తల్లిపాలు త్రాగే పిల్లలలో ప్రజ్ఞా స్థాయి ఎక్కువగా ఉంటుంది అని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ ఎన్ ఎం పి సరూప రాణి అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## రచయిత బొమ్మిశెట్టి రమేష్ కు కీర్తిరత్న పురస్కారం....!



**ఆంధ్ర వార్త మైదుకూరు ఆగస్టు 1 :** మైదుకూరు పట్టణం సాయినాథపురం కు చెందిన రచయిత,, చరిత్రకారుడు బొమ్మిశెట్టి శెట్టి రమేష్ కు కీర్తి రత్న పురస్కారం హైదరాబాద్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ వారు అందజేయనున్నట్లు రమేష్ శుక్రవారం మీడియాకు తెలిపారు.ఆగస్టు మూడవ తేది హైదరాబాద్ లకిడికపూల్ బిర్లా ఆడిటోరియంలో జరిగే కార్యక్రమంలో రచయిత పురస్కారాన్ని స్వీకరించనున్నట్లు ఆయన చెప్పారు.ఈ సందర్భంగా మీడియాతో రచయిత మాట్లాడుతూ రాసిన ఎన్నో వ్యాసాలు అన్ని ప్రముఖ దినపత్రికలలో ప్రచురితమయ్యాయన్నారు.కరోనా కాలం (2020) నుంచి ఇప్పటికీ ఎన్నో వీర ఘల్లులు, శాసనాలు, శిధిలావస్థలో ఉన్న చారిత్రక కట్టడాలు, ఆలయాలపైపరిశోధనలు విస్తృతంగా చేస్తున్నట్లు తెలిపారు.. సాహిత్యకార్యక్రమాలునిర్వహిస్తున్నట్లు వివరించారు. సాహిత్య , పరిశోధనలపై చేస్తున్న విస్తృతమైన కృషిని హైదరాబాద్ మెగా హెల్పింగ్ ఫౌండేషన్ గుర్తించి ఈ పురస్కారాలు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు. పురస్కారం రావడం పట్ల కుటుంబసభ్యులు,శ్రేయోభిలాషులు, సన్నిహితులు, బంధువులు,మైదుకూరు పుర ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ఆంధ్ర వార్త
శనివారం 02 - 08 - 2025

# రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ఘన స్వాగతం






**ఆంధ్ర వార్త కడప బ్యూరో ఆగస్టు1 :** కడప.కడప విమానాశ్రయంలో ప్రొద్దుటూర,కమలా పురం శాసన సభ్యులు ఎన్.వరదరాజుల రెడ్డి,పుత్త కృష్ణ చైతన్య,టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస రెడ్డి, తెదేపా నేతలు పుత్తా నరసింహా రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,హరి ప్రసాద్,సీఎం సురేష్ నాయుడు,శ్రావణ రాజ్ రెడ్డిపలువురు జిల్లా అధికారులు,తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వాగతం పలికేందుకు వచ్చిన వారినిఆప్యాయంగా పేరుపేరునా పలకరించి మ. 12.50కి గంటలకు హెలికాప్టర్ లో జమ్మలమడుగుకు బయలుదేరి వెళ్లారు.

## ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల ఇంటింటి పంపిణీలో పాల్గొన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు






**ఆంధ్ర వార్త కడప బ్యూరో ఆగస్టు 1 :** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లబ్ధిదారులతో ముఖాముఖి అనంతరం ఆటోలో ప్రజా వేదికకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జమ్మలమడుగు మండలం గూడెం చెరువులో వేణు గోపాల్ చేనేత కుటుంబం వారితో ముఖ్యమంత్రివర్యులు ముఖాముఖి....వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను గురించి అడిగి తెలుసుకున్న ముఖ్యమంత్రి.

**అనంతరం గూడెం చెరువులో**

వెలిగండ్ల మునీంద్ర తాను పెరాలసిస్ తో బాధపడు తున్నానని తనకు పెన్షన్ మంజూరు చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని అభ్యర్థించగా.. పింఛన్ ను వెంటనే మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరికి ఆదేశించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.అనంతరం ఆటోలో ప్రజావేదికకు బయలు దేరి మ.2.30 గం.లకు ప్రజా వేదిక కు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.

# నో శాలరీ హైక్స్, సీనియర్ల నియామకాలు నిలిపివేత.. ఉద్యోగులకు టీసీఎస్ మరో షాక్..!




భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ పెద్ద ఎత్తున లేఆఫ్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. తన మొత్తం ఉద్యోగుల్లో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్లు తెలిపింది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.అయితే, ఈ లేఆఫ్స్ ప్రకటన అనంతరం సంస్థ తాజాగా మరికొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిసింది. కొత్త ఉద్యోగ నియామకాలను నిలిపివేసినట్లు సమాచారం. ఈ ఆర్థిక సంవత్సరంలో సీనియర్ లెవెల్ ఉద్యోగులను రిక్రూట్ చేసుకోకూడదని నిర్ణయించినట్లు తెలిసింది. అదేవిధంగా వార్షిక వేతనాల పెంపు, ఇంక్రిమెంట్లకు కూడా ఫుల్ స్టాప్ పెట్టినట్లు సంబంధిత వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి.ంతేకాదు, బెంచ్‌పై నియమిత కాలం కంటే ఎక్కువగా ఉన్న సిబ్బందిని కూడా తొలగించే ప్రక్రియను మొదలు పెట్టినట్లు సమాచారం. ఇప్పటికే ఉద్యోగులు 35 రోజులకు మించి బెంచ్‌పై ఉండకూడదనే నియమాన్ని టీసీఎస్ అమలు చేస్తోన్న విషయం తెలిసిందే. ఇక మధ్యస్థ, సీనియర్ స్థాయి ఉద్యోగుల తొలగింపు ద్వారా టీసీఎస్‌కి ఏటా 300 నుంచి 400 మిలియన్ డాలర్లు అంటే రూ.2,400 కోట్ల నుంచి రూ. 3,600 కోట్ల వరకూ ఆదా అవుతుందని ఓ సీనియర్ ఐటీ విశ్లేషకుడు అంచనా వేశారు.

**టీసీఎస్‌లో 12వేల మంది ఔట్..!**

కృత్రిమ మేధ రాకతో ప్రయోజనాల సంగతి ఏమోగానీ ఐటీ ఉద్యోగాలపై దీని ప్రభావం మాత్రం గట్టిగానే పడుతోంది. ఏఐ పుణ్యమాని ఇప్పటికే పలు దిగ్గజ సంస్థలు తమ స్టాఫ్‌ను తగ్గించుకుంటున్నాయి. భారత్‌లోని అతి పెద్ద ఐటీ సర్వీసుల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) తన మొత్తం ఉద్యోగులలో 2 శాతం మందికి ఉద్వాసన పలకనున్నది. వచ్చే ఏడాది కల్లా దాదాపు 12,200 మంది ఉద్యోగులపై దీని ప్రభావం పడనున్నది. మధ్య స్థాయి, సీనియర్ స్థాయి ఉద్యోగులపై అధికంగా వేటు పడే అవకాశం ఉంది. ఈ విషయాన్ని టీసీఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ కే కృతివేశన్ మనీకంట్రోల్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు.అత్యంత వేగంగా సాంకేతిక మార్పులు చోటుచేసుకుంటున్న వేళ భవిష్యత్తు అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సంసిద్ధంగా ఉండక తప్పదని ఆయన అన్నారు. ఉద్యోగుల సంఖ్యను ఎందుకు తగ్గించవలసి వస్తోందన్న ప్రశ్నకు యావత్ ఐటీ పరిశ్రమ మార్పు చెందుతున్నదని, పని చేసే విధానాలు మారుతున్నాయని ఆయన బదులిచ్చారు. 2025 జూన్ నాటికి ప్రపంచవ్యాప్తంగా 6.13 లక్షల మంది టీసీఎస్ ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 2 శాతం మంది అంటే సుమారు 12,200 మంది ఉంటారు. లమిడిల్ మేనేజ్‌మెంట్, సీనియర్ లెవెల్స్‌లో అధికంగా ఉంటాయని కృతివాసన్ స్పష్టం చేశారు

# పడకేసిన పారిశ్రామికోత్పత్తి.. కీలక రంగాలు కుదేలు

**పడకేసిన పారిశ్రామికోత్పత్తి.. కీలక రంగాలు కుదేలు**

**గనులు, విద్యుదుత్పత్తిలో నిస్తేజం**

**జూన్‌లో 1.5 శాతంగానే వృద్ధిరేటు**

**గత నెల 10 నెలల కనిష్ఠానికి ఐఐపీ పతనం**

దేశీయ పారిశ్రామిక రంగాన్ని నిస్తేజం ఆవరించింది. ఈ ఏడాది మొదలు పారిశ్రామికోత్పత్తి క్షీణిస్తున్నది మరి. మార్చి నుంచి క్రమేణా పడిపోతున్న వృద్ధిరేటు.. గత నెల దాదాపు ఏడాది కనిష్ఠాన్ని తాకింది. దేశంలో కీలక రంగాలు కుదేలవుతున్నాయి. ఆర్థిక, వ్యాపార, పారిశ్రామిక వృద్ధికి దోహదపడే అంశాల్లో నిస్తేజం కనిపిస్తున్నది.అసలే అంతర్జాతీయంగా విపత్కర పరిస్థితులు నెలకొన్న వేళ..ఈ ప్రతికూల ంకేతాలు కలవరపాటుకు గురిచేస్తున్నాయిప్పుడు. గడిచిన 4 నెలలుగా భారతీయ పారిశ్రామికోత్పత్తి సూచీ కదలికలు తీవ్ర నిరాశనే మిగులుస్తున్నాయి.అంతకంతకూ పతనమవుతున్న ఉత్పాదక వృద్ధి.. గత నెల జూన్‌లో 10 నెలల కనిష్ఠాన్ని తాకుతూ 1.5 శాతానికి పరిమితమైంది. గనులు, విద్యుత్తు రంగాల్లో ఉత్పత్తి నత్తనడకన సాగుతున్నదని తాజాగా విడుదలైన కేంద్ర ప్రభుత్వ గణాంకాలే చెప్తుండటం గమనార్హం దేశీయ పారిశ్రామిక రంగాన్ని నిస్తేజం ఆవరించింది. ఈ ఏడాది మొదలు పారిశ్రామికోత్పత్తి క్షీణిస్తున్నది మరి. మార్చి నుంచి క్రమేణా పడిపోతున్న వృద్ధిరేటు.. గత నెల దాదాపు ఏడాది కనిష్ఠాన్ని తాకింది. జూన్‌లో 10 నెలల కనిష్ఠ స్థాయిని సూచిస్తూ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ) 1.5 శాతానికే పరిమితమైందని సోమవారం విడుదలైన అధికారిక గణాంకాల్లో తేలింది. గత ఏడాది ఆగస్టు తర్వాత ఈ స్థాయిలో ఉత్పాదక వృద్ధి నమోదు కావడం ఇదే తొలిసారి. ఇక నిరుడు జూన్‌లో 4.9 శాతం వృద్ధిని ఐఐపీ చూపింది.

**గనులు, విద్యుత్తు రంగాలు డీలా**

గనులు, విద్యుత్తు రంగాల్లో ఉత్పాదకత డీలా పడింది. అయితే దేశ ఆర్థిక ప్రగతికి రథ చక్రాలైన ఈ రెండు రంగాల్లో మందగమనం ఇలాగే కొనసాగితే.. మొత్తం జీడీపీ వృద్ధిని అది ప్రభావితం చేస్తుందన్న ఆందోళనలుఇప్పుడు కని



పిస్తున్నాయి. ఏడాది క్రిందటితో పోల్చితే ఈ జూన్‌లో గనుల రంగంలో ఉత్పత్తి వృద్ధిరేటు 10.3 శాతం నుంచి 8.7 శాతానికి తగ్గింది. ఫలితంగా విద్యుదుత్పత్తిపై పెద్ద ఎత్తునే ప్రభావం పడింది. పోయినసారి జూన్‌లో దేశీయ విద్యుదుత్పత్తిలో 8.6 శాతం వృద్ధి నమోదైంది. కానీ ఈ జూన్‌లో 2.6 శాతంగానే ఉన్నది. ఇప్పటికీ దేశంలో విద్యుత్తు అవసరాలు అత్యధికంగా తీరేది బొగ్గు ద్వారానే. దీంతో తగ్గిన బొగ్గు ఉత్పత్తి ప్రభావం.. వెంటనే విద్యుత్తు తయారీపై కనిపించిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**తయారీ వృద్ధీ అంతంతే..**

కీలకమైన తయారీ రంగంలోనూ గత నెల వృద్ధిరేటు అంతంతమాత్రంగానే ఉన్నది. గత ఏడాది జూన్‌లో 3.5 శాతంగా నమోదవగా, ఈ జూన్‌లో అది 3.9 శాతానికి పెరిగిందని జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్‌వో) తమ తాజా నివేదికలో వెల్లడించింది. కాగా, ఈ ఆర్థిక సంవత్సరం (2025-26) తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో ఐఐపీ వృద్ధి కేవలం 2 శాతంగానే ఉన్నది. ఏడాది క్రితం 5.4 శాతంగా ఉండటం గమనార్హం. దీంతో 11 నెలల కనిష్ఠానికి దిగజారినైట్టెంది. ఈ ఏడాది జనవరి-మార్చిలో 4 శాతంగా ఉన్నట్టు ఎన్ఎస్‌వో చెప్తున్నది. ఇదిలావుంటే ఈ ఏడాది మే నెలలో ఐఐపీ వృద్ధిరేటును ఎన్ఎస్‌వో సవరించింది. ముందుగా 1.2 శాతంగా ప్రకటించగా, దాన్నిప్పుడు 1.9 శాతానికి పెంచింది

## ఆంధ్ర వార్త కథనానికి స్పందన

# మరమ్మతుకు నోచుకున్న వాటర్ ప్లాంట్

**కృతజ్ఞతలు చెప్పిన ఆర్టీసీ సిబ్బంది**



**ఆంధ్ర వార్త పులివెందుల ఆగస్టు 01 :** పులివెందుల పట్టణ పరిధిలో నూతన బస్టాండ్ గ్యారేజ్ ప్రాంగణంలో మంచినీటి వాటర్ ప్లాంట్ మరమ్మత్తులకు నోచుకోలేదని ఆంధ్ర వార్త జాతీయ దినపత్రిక లోని వార్తకు స్పందన కలిగి ఆర్టీసీ అధికారులు తక్షణమే మరమ్మత్తులు నిర్వహించారు. ఈ సందర్భంగా కండక్టర్లు డ్రైవర్లు మాట్లాడుతూ ఆర్టీసీ గ్యారేజ్ లో ఏర్పడిన మంచినీటి సమస్యను ఆర్టీసీ అధికారులు తక్షణమే స్పందించి మరమ్మత్తులు నిర్వహించారాని, ఇప్పుడు ప్రతి ఒక్కరు మంచినీటికి ఎటువంటి ఇబ్బందులు లేవు అని, ఆర్టీసీ సిబ్బంది అధికారులకు మరియు ఆంధ్ర వార్త పత్రికకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యం

**ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్**



**ఆంధ్ర వార్త మైదుకూరు ఆగస్టు 1 :** మైదుకూరు మున్సిపాలిటీ 14వ వార్డులో పెన్షన్లు పంపిణీ చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్..మైదుకూరు మున్సిపాలిటీలో ఇన్చార్జి మంత్రి సవితమ్మ చేతులమీదులుగా పెన్షన్ అందించడం సంతోషంగా ఉంది..ప్రస్తుతం మైదుకూరు లో 35 వేల పెన్షన్లు ఇస్తున్నాం..కొత్తగా మైదుకూరు కు 606 నూతన పెన్షన్లు మంజూరు అయ్యాయి..4000 రూపాయల పెన్షన్ ఇచ్చే చరిత్ర దేశంలో లేదు..వైసిపి ప్రభుత్వం లో అర్హత లేని వారికి పెన్షన్ ఇచ్చారు..అర్హత లేని వారిని మాత్రమే పెన్షన్లు తీసివేశాం అది మాజీ శాసనసభ్యుడు గమనించాలి..పెన్షన్లు ఇవ్వడం లేదన్నది కరెక్ట్ కాదు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇస్తాం..జిల్లా పరిషత్ హై స్కూల్ దగ్గర ఒక రూము బాడుగకు ఇచ్చారు..యాక్షన్ లో తీసుకున్న రూము లో చాపలు, చికెన్ వంటివి అమ్మడం ఏంటి..పక్కనే స్కూలు ఉండటం వల్ల చాలా ఇబ్బంది.. వారిపై మాకు కచ్చలేదు.ఇదమడక వద్ద రోడ్లో డాబాను తీసేస్తే విమర్శిస్తున్నారు.. ఆ డాబా వద్ద ఎంతోమంది చనిపోయారు.మేము ఎవరి కడుపు కొట్టము కచ్చా సాధింపు చేయుము..అభివృద్ధి చేస్తున్నము సలహాలు ఇవ్వండి మరింత అభివృద్ధి చేస్తాం.మైదుకూరు అభివృద్ధికి సీఎం చంద్రబాబు ?220 కోట్లు హామీ ఇచ్చారు 100 కోట్లు శాంక్షన్ ప్రాసెస్ జరుగుతున్నాయి.కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి చేస్తాం తప్ప కచ్చ సాధింపు మా ఆలోచన లేదు.

## ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీలో ఆగష్టు 3 న జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్ షిప్ పోటీలు

**యోగాసన ఛాంపియన్షిప్ ఏపి అధ్యక్షులు రాధిక, ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా**



**ఆంధ్ర వార్త వేంపల్లె ఆగష్టు 01 :** జిల్లా స్థాయి యోగాసన ఛాంపియన్షిప్ – 2025 ఆగస్టు 3 వ తేదీన వేంపల్లె మండలం ఇడుపుల పాయ ఆర్జీయూకేటీ ట్రిపుల్ ఐటీ , ఆర్‌కె వ్యాలీ క్యాంపస్‌లోని 'యోగా లయ' లో ఘనంగా నిర్వహించనున్నట్లు యోగాసన ఛాంపియన్షిప్ ఏపి అధ్యక్షులు రాధిక , ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ కుమారస్వామి గుప్తా తెలిపారు. అనంతరం ఆయన వారు మాట్లాడుతూ ఈ పోటీలు యువతలో శారీరక దారుఢ్యం, మానసిక శాంతి, శ్రమశీలతను పెంపొందించడమే కాకుండా, యోగాసనాల్లో వారి ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసే వేదికగా నిలవనున్నాయని అన్నారు. పోటీలో పాల్గొనే అథ్లెట్లు మెడల్స్ మరియు సర్టిఫికెట్లు గెలుచుకునే అవకాశాన్ని పొందుతారని , అంతేకాకుండా విజేతలకు రాష్ట్ర స్థాయిలో పాల్గొనే అవకాశమూ లభించనుందని తెలిపారు. జిల్లాలోని యోగా క్రీడాకారుల ప్రతిభను వెలికితీయడంలో ఇది గొప్ప వేదికవుతుందని అన్నారు. ఆసక్తి ఉన్నవారు ముందుగానే పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. నమోదు కోసం 99592 59211, 99636 28927 నంబర్లను సంప్రదించాలని రాధిక తెలిపారు.

## నిజనిర్ధారణలో ముద్దాయికి 3 సంవత్సరాల జైలు శిక్ష

**ఎస్సై రవికుమార్**



**ఆంధ్ర వార్త పులివెందుల అర్బన్ :** 2018 వ సంవత్సరం మే 4వ తేదీన సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైనటువంటి కేసులో నిజం నిర్ధారణ కావడంతో ముద్దాయి వెలుగోటి రామలింగేశ్వర రెడ్డి కి కడప జిల్లా కోర్టు మూడు సంవత్సరాల జైలు శిక్ష మరియు 10 వేల రూపాయల జరిమానాలను విధించడం జరిగిందనీ ఎస్సై రవికుమార్ తెలిపారు. చింతలపల్లి అంకాలమ్మ కు చెందిన పొలంలో ముద్దాయి రామలింగేశ్వర్ రెడ్డి అక్రమముగా ప్రవేశించి గుంతలు తీయగా, పట్టా పొలంలో గుంతలు ఎందుకు తీసారో బాధితురాలు ప్రశ్నించగా ముద్దాయి కోపంతో ఫిర్యాధిని, ఫిర్యాది భర్తను కులం పేరుతో సంఘటనకు సంబంధించి సింహాద్రిపురం పోలీసు వారు కేసు నమోదు చేసి, కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా అనేక విచారణ అనంతరం 01.08.2025 వ తేదీ జిల్లా కోర్టు నిందితునికి కావడంతో మూడు సంవత్సరముల జైలు శిక్ష మరియు 10 వేల రూపాయల జరిమానా విధించినారు.ఈ కేసులో ముద్దాయికి శిక్షపడేలా కృషిచేసిన పిపి బాలాజీ ని మరియు పోలీస్ సిబ్బందిని రాజశ్రీ కడప జిల్లా ఎస్పి అశోక్ కుమార్ అభినందించినారు .

Edited, Printed, Published and owned by S R PALLI RAMESH KUMAR, Printed at vsr publications Kadapa 6/107 B.MATAM-516503, YSR KADAPA, ANDHRAPRADESH Editor :- S R PALLI RAMESH KUMAR Mobile.No :- 9000493179 https://www.andhravartha.in